



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 29 జూన్ 2025

పేజీలు - 08


# బకాయిల షాక్!




- ప్రభుత్వ శాఖల నుంచి రూ.600 కోట్ల బకాయిలు
- మొండిబకాయిలు రూ.21కోట్ల పైనే
- గ్రామపంచాయితీల నుంచి పేరుకుపోయిన బిల్లులు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యుత్ శాఖ
- బిల్లుల వసూళ్లకు త్వరలో స్పెషల్‌డ్రైవ్

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

విద్యుత్ శాఖకు బకాయిలు భారంగా మారాయి. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయితీలు, తాగునీటి పథకాల నుంచి అందాల్సిన బిల్లులు రూ.600కోట్లకు చేరాయి. వీటి వసూలుకు ఆశాఖ అధికారులు ఎంత ప్రయత్నించినా ఫలితం కనిపించడం లేదు. ఉన్నతాధికారులు అసలు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదని చెబుతూ దాట వేస్తున్నారు. సామన్య ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేసే విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల విషయంలో ఏమీ చేయలేక నిస్సాహాయతను వ్యక్తం చేస్తున్నారు. త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడంతో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులకు లేఖలు రాయాలని విద్యుత్ అధికారులు భావిస్తున్నారు.

**కడప** ఆపరేషన్ సర్కిల్‌లోని కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, మైదుకూరు పరిధిలో 8,97,853 విద్యుత్ సర్వీసులున్నాయి. ఇందులో గృహ సర్వీసుల కింద 6,76,940 సర్వీసులు, 83,787 వాణిజ్య సర్వీసులు, 5915 పారిశ్రామిక సర్వీసులు కాగా, 12,332 సర్వీసులు గ్రామ పంచాయతీలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, తాగునీటి పథకాలకు అందించినట్లు తెలుస్తోంది. 1,18,879 వ్యవసాయ సర్వీసులున్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. 2024-25 సంవత్సరానికి కడప సర్కిల్‌కు 4007.84 మిలియన్ యూనిట్స్ విద్యుత్‌ను కోటాగా కేటాయించగా అందులో 3684.23 మిలియన్ యూనిట్స్ వాడకం జరిగింది. సబ్‌స్టేషన్ల నిర్వహణ, కొత్త లైన్ల ఏర్పాటు, మరమ్మత్తుల నిర్వహణ వంటివి బాగానే ఉన్నా బకాయిల వసూళ్ళలో విద్యుత్ శాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు సెక్టార్ నుంచి బిల్లుల వసూళ్ళలో ఇబ్బందులు లేకున్నా ప్రభుత్వ మిగతా 2పేజీలో

## రైతులు నష్టపోకుండా
# పరిహారం

### జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణలో భాగంగా.. ఉద్యాన పంటలు, వృక్షాలు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా జేసీ అధితి సింగ్ సంబందిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూ సేకరణలో ఉద్యాన పంటలు, చెట్లు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం అంచనా ప్రక్రియపై.. శనివారం కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి సంబందిత అధికారులు, ఆయా డివిజన్ల ఆర్డీవోలు, తహశీలర్లతో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జేసీ అదితి సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షకు ఎస్డీసి, ఎన్ హెచ్ పీడి వెంకటపతి, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు సాయిశ్రీ, చిన్నయ్య సంబందిత రీజియన్ల ఎన్ హెచ్ఏఐ, ఎన్ హెచ్ పీడిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. బెంగుళూరు-కడప-విజయవాడ జాతీయ ..మిగతా 2పేజీలో

## కెసి కెనాల్‌కు తక్షణం నీరు ఇవ్వండి!

6లో




## ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి కలగా డంపింగ్ యార్డ్
# స్థల సేకరణ




5లో

## డ్రోన్లతో వ్యవసాయ
# విప్లవం



### అందుబాటులో ఆధునిక పద్ధతులు
### యువ రైతులకు ఉపాధి
### ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి

**వల్లూరు,మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా సబ్సిడీలను అందిస్తుందని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, శనివారం మండల పరిధిలోని దిగువపల్లి గ్రా మంలో నిర్వహించిన డ్రోన్, చిరుధాన్యాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, రైతు సేవ కేంద్రం ద్వారా 80 శాతం సబ్సిడీతో మంజూరు చేసిన డ్రోన్‌ను రైతు ఎరమరెడ్డి శివారెడ్డికి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా. మిగతా 2పేజీలో

# బకాయిల షాక్ !

(మొదటి పేజీ తరువాయి)

సెక్టార్ నుంచి మాత్రం బకాయిలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ప్రతినెలా జిల్లాలో లోటెన్షన్, హైటెన్షన్ విద్యుత్ వినియోగం ద్వారా రూ.200కోట్లకుపైగా బిల్లులు వసూలు అవుతున్నట్లు తెలుస్తోంది. గృహ, వాణిజ్య, వ్యవసాయ, పారిశ్రామిక సర్వీసుల నుంచి ఏనెలకు ఆ నెల సిబ్బంది క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నారు. నిర్దిష్ట కాల వ్యవధిలో బిల్లులు చెల్లించని పక్షంలో కొంత గడువు ఇచ్చి రుసుముతో కలిపి వసూలు చేయడం అప్పటికీ వినియోగదారులు స్పందించకపోతే సర్వీసులను కట్ చేయడం చేస్తున్నారు. దీంతో ప్రజలు భయపడి సకాలంలోనే విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. సర్‌ఛార్జిలు, సర్వీస్ ఛార్జీలు వంటి భారం మోపుతున్నా వినియోగదారులు మౌనంగా భరిస్తూనే ఉన్నారు. కానీ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల నుంచి విద్యుత్ శాఖకు అందాల్సిన బిల్లులు సకాలంలో చెల్లించడం లేదు. ఇప్పటికే ఈ బకాయిలు రూ.600 కోట్లకు చేరినట్లు ఆశాఖ ఉన్నతాధికారులే స్పష్టం చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా గ్రామ పంచాయితీలు, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, రెవెన్యూ వంటి కీలక శాఖల నుంచి పెద్ద మొత్తంలో బకాయిలు రావల్సి ఉన్నట్లు తెలుస్తోంది. మండలస్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు బిల్లులు చెల్లించాల్సి ఉంది. బకాయిల కోసం విద్యుత్ శాఖ అధికారులు ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేకపోయింది. కడప జిల్లాలోని 557 పంచాయతీలున్నాయి. ఆయా పంచాయితీల్లో ఈఈఎస్ఎల్ ఎస్ఈడీ లైట్ల నిర్వహణ పేరుతో గత ఏడాది విడుదలైన 15వ ఆర్థిక సంఘం నుంచి విడుదలైన బడ్జెట్‌లో అధికారులు 20శాతం నిధులను రాబట్టినట్లు తెలుస్తోంది. కానీ ఆ మొత్తాలను కూడా విద్యుత్ శాఖకు జమ వేయలేదని తెలుస్తోంది. అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ ఇదే పరిస్థితి. నెలవారి బిల్లులు వేలరూపాయలు వస్తున్నా నామమాత్రం మొత్తాలు కూడా విద్యుత్ శాఖకు చెల్లించడం లేదు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్నిరకాల వాటికి సంబంధించి రూ.21 కోట్లు మొండి బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బకాయిల వసూళ్ళకు త్వరలో విద్యుత్ శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ శాఖలకు కూడా లేఖలు రాయాలని భావిస్తున్నారు. ఇలా ప్రభుత్వ శాఖల నుంచి రూ.600 కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాట్లు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు.

## రైతులు నష్టం పోకుండా పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా.. చేపడుతున్న భూసేకరణ ప్రక్రియలో జమ్మలమడుగు, వి.ఎన్. పల్లె మండలాల్లో ఉద్యాన పంటలు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టం రాకుండా.. భూసేకరణ చట్టంలోని సంబం దింత ప్రామాణికాలను పక్కాగా పాటిస్తూ.. పరిహారం అంచనాలను నివేదించాలన్నారు. వృక్షాల వయస్సు, చెట్ల పెంపకానికి ఎరువులు, ఫరీలైజర్స్ ఇతర నిర్వహణకు సంబంధించి ఇప్పటివరకు రైతులు వెచ్చించిన వ్యయం తదితర అంశాలను ఉద్యాన వన శాఖ అధికారులు ఖచ్చి తంగా, పారదర్శకంగా వ్యాల్యుయేషన్ చేయాలన్నారు. వేగవంతం చేయ డం జరుగుతోందన్నారు. కాగా.. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పను లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.. ఎన్ హెచ్ఏఐ పీడి అశోక్ కుమార్, ఆర్ అండ్ బి నేష నల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, ఎన్ హెచ్ ప్రాజె క్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుంభగిరి పంచాయతీ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్న పాలకొండు రాజశేఖర్ రెడ్డి

కుంభగిరిని టిడిపి అడ్డాగా మారుస్తామంటున్న టిడిపి నాయకులు,



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని కుంభగిరి గ్రామ పంచాయతీ లో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా నేనున్నానని భరోసానిస్తూ అండగా నిలుస్తున్నారు అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆయన స్వగ్రామం కుంభగిరి కావటంతో పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ ఫోర్ కార్యక్రమంలో భాగంగా కుంభగిరిలో ముందుకెళ్తూ ఆయన మండలంలోని అన్ని పంచాయతీలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నారు గ్రామంలో ఎవరైనా మహిళలు వివాహం చేసు కుంటే వారికి చీర, సారె రూ.5000ల నగదును అందిస్తున్నారు అంతేకాకుండా గ్రామంలో ఎవరైనా అనారోగ్య బారిన పడి ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆసరాగా ఉంటున్నారు తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను చేయించాలని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కుంభగిరి పంచాయతీలో భారీ ఎత్తున దాదాపు 3000 మందికి పైగా టిడిపి కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్డులను తన సొంత డబ్బులతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయించారు. ఎవరైతే గ్రామంలో సభ్యత్వ నమోదు చేయించుకున్న టిడిపి కార్యకర్తలు ఉన్నారో వారి ప్రమాదానికి వారి కుటుంబానికి టిడిపి పార్టీ రక్షగా నిలుస్తోంది గత మే నెలలో ఎస్ వెం కటాపురం లోని పొత్తపి చిన్నయ్య ఆటో బోల్తా పడి ప్రమాదంలో చనిపోవ డంతో వారి కుటుంబ పోషణకు ఇబ్బంది కాకూడదనే ఉద్దేశంతో మరణ వార్త తెలుసుకున్న పాలకొండు రాజశేఖర్ రెడ్డి తక్షణమే అతని కుటుంబాన్ని సందర్శించి తన సొంత డబ్బులు 1,50,000 రూపాయలను అందించారు ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి ఏదైతే మాట చెప్పారో ఆ మాట ప్రకారం నిలబడి చెప్పడమే కాదు పనిచేసి చూపిస్తానని నిరూపించారు టిడిపి సభ్యత్వం తీసుకున్న పొత్తపి చిన్నయ్య కు ఐదు లక్షల రూపాయలను రావటానికి రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషిచేసి బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ దృష్టికి తీసుకెళ్లి వారి కృషితో సత్వరమే బీమా పరిహారం అందేలా కృషి చేయడంతో చిన్నయ్య కుటుంబం పాలకొండు రాజశేఖర్ రెడ్డికి కుటుంబానికి అండగా ఉన్నందుకు రుణపడి ఉంటామని వారు ధన్యవాదాలు తెలియజేశారు శనివారం సాయంత్రం ఆటో మండల టిడిపి అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి చిన్నయ్య కు టుంబాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకొని టిడిపి పార్టీలో కార్య కర్తలు ఎవరైనా చనిపోతే ఆ కుటుంబం ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో మంత్రి నారా లోకేష్ టిడిపి సభ్యత్వ నమోదు కార్డుతో ఐదు లక్షల రూపా యల పరిహారం అందించడం ద్వారా ఆ కుటుంబం ఏదో ఒక విధంగా వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తుందని అన్నారు దేశంలో ఏ పార్టీ కూడా కార్యకర్తలను వారి కుటుంబాలను చూసుకోని విధంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా రానున్న రోజుల్లో కుంభగిరి పంచాయతీని టిడిపి అడ్డాగా మారుస్తామని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు అల్లం వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు జెసిబి సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, పరశురాముడు, డీలర్ ఎల్లయ్య, పెంచలయ్య, మల్లెం కొండయ్య తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2026 కడప నగర ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమవ్వాలి

**ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్ళీ తొలగిపోయింది..**

**భారత మాజీ ప్రధాని, స్వర్గీయ పి.వి. నరసింహారావు 104వ జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

**ఎన్.డి. విజయజ్యోతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు**

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని 50 వార్డులపై కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించి మేయర్ పదవిని కైవసం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి పిలుపునిచ్చారు. శనివారం ఆమె కడపలోని ఇందిరాభవన్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న కడప నగర వార్డు సభ్యుల పదవీ కాలం 13-03-2026తో ముగియనున్నట్లు తెలిపారు. ఇంకా సుమారు తొమ్మిది నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది కనుక కాంగ్రెస్ పార్టీ నేతలంతా ఇప్పటి నుండే నగర ఎన్నికలపై దృష్టి పెట్టాలని సూచించారు. వార్డుల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, పార్టీ బలాన్ని పెంచే చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి వార్డులో కాంగ్రెస్ విజయాన్ని సాధించి కడప మేయర్ స్థానం కాంగ్రెస్ పార్టీకి దక్కేలా అన్ని శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.

**ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్ళీ తొలగిపోయింది..**

ఆర్.ఎస్.ఎస్. ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబోలె గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సామ్యవాదం(సోషలిస్ట్), లౌకిక వాదం (సెక్యులరిజం) అనే పదాలను తొలగించాలని కోరారు. బిజెపికి రాజ్యాంగం అవసరం లేదని మనుస్మృతి కావాలని విజయజ్యోతి మండిపడ్డారు. సంవిధానం వీరికి అసహనంగా ఉంటుంది, ఎందుకంటే అది సమానత్వం, లౌకికత్వం, న్యాయం గురించి మాట్లాడుతుంది. ఆర్ఎస్ఎస్-బీజేపీకి అవసరం ఉన్నది భారతీయ రాజ్యాంగం కాదు, మనుస్మృతి. వీరు బహుజనులు మరియు పేదల హక్కులను హరించి, వారిని మళ్లీ గులాములుగా మార్చాలనుకుంటున్నారు. సంవిధానం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి తిసుకోవడం వీరి అసలైన అజెండా. ఆర్ఎస్ఎస్ కలలు నిజం కావు - మేము వారిని ఎప్పటికీ విజయవంతం కాకుండా అడ్డుకుంటాం. ప్రతి దేశభక్తుడు చివరి శ్వాస వరకు రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాడతాడు.



**భారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త పి.వి. నరసింహారావు**

భారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త స్వర్గీయ పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి హాజరై, పి.వి.గారి చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-%1991 నుండి1997 వరకు 6 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీకి సేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున 20 సంవత్సరాలు శాసన సభ్యునిగా ,రాష్ట్ర మంత్రిగా,ముఖ్య మంత్రిగా సేవలందించారు. దక్షిణ భారతదేశం నుండి తొలి భారత ప్రధాని పీవీ. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న ఆర్థిక సంస్కరణలు దేశాభివృద్ధికి మలుపు తిప్పినవని, దేశ భద్రత, విదేశాంగ విధానాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. పార్టీలో పలు స్థాయిలలో పనిచేసిన నాయకులకు పి.వి.గారి జీవితం ప్రేరణగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు.

## డ్రోన్లతో వ్యవసాయ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన కార్యక్రమంలో కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ డ్రోన్ల వినియోగాన్ని పెంచడం వల్ల రైతులకు సకాలంలో పురుగుమందులు సూక్ష్మ ఎరువులు అందించడానికి వీలు కలుగుతుందన్నారు, తక్కువ సమయంలోనే పంటపై పురుగుమందులు చల్లేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాల్లో యువ రైతులకు ఉపాధి కల్పించే విధంగా డ్రోన్ల పై అవగాహన కల్పించి రూ 10 లక్షలు విలువ చేసే డ్రోన్లను పెద్ద ఎత్తున రాయితీతో రూ2 లక్షలకు అందించడం జరుగుతుందన్నారు, రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి రైతులకు డ్రోన్లను అందించే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు, వర్షాకాలం, భూమి బురదగా ఉన్న సమయంలో రైతులు పంటలపై పురుగుమందులు పిచికారి చేయాలంటే నానా కష్టాలు పడేవారున్నారు, ఈ డ్రోన్ల వినియోగంతో అటువంటి ఇబ్బందులు తగ్గాయన్నారు, రైతులను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేందుకు అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామన్నారు, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను అందించామన్నారు, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్ర నాయక్ మాట్లాడుతూ రైతులకు రాయితీపై అందించే పనిముట్లు వ్యవసాయ శాఖ ద్వారా అందించే ఏ ప్రోత్సాహమైన జిల్లా రైతులకు పెద్ద ఎత్తున అందేలా కృషి చేస్తామన్నారు, ఆధునిక పద్ధతి ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపితం అయ్యేందుకు పాటు పడుతుందన్నారు, శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలు సలహాలతో పంట సాగులో మంచి దిగుబడులు సాధించాలన్నారు, శాస్త్రవేత్తలు డాక్టర్ వీరయ్య సునీల్ మానస రైతులకు వివిధ కొత్తరకం



వంగడాలు తక్కువ కాలంలో పండించే ధాన్యాలు తదితరు విషయాలను తెలియజేశారు, అనంతరం మినుములు రాగులు, జొన్నలు చిరు సంచులను రైతులకు అందించారు, ఈ కార్యక్రమంలో కమలాపురం ఏడిఏ నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, సుధా మదన్మోహన్ రెడ్డి, సుధారమణారెడ్డి, శివారెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, ఫైర్ శివారెడ్డి, ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకటసుబ్బయ్య, చిట్టిబాబు, సురేష్, సర్పంచ్ కులయప్ప, ఇసుకపల్లి వెంకటసుబ్బారెడ్డి, ఓబులేష్ యాదవ్, లక్ష్మి రెడ్డి, బాల్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు..

## మైనర్‌లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

### సీఐ టి.నరసింహులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మైనర్‌లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వరాదని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. శనివారం పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిభంధనలపై అవగాహన కలిగి ఉండడం ప్రజలందరికీ చాలా ముఖ్యమన్నారు. ముఖ్యంగా వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా వాడాలని, బయట వచ్చే సందర్భాల్లో వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు. వేగ పరిమితిని మించకుండా వాహనం నడపాలని, వీటి ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** సీబీఎస్ఈ 10, 12 తరగతుల సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. పదో తరగతి పరీక్షలు జులై 15 నుంచి 22 వరకు, 12వ తరగతి పరీక్షలు జులై 15న నిర్వహించనున్నట్లు బోర్డు తెలిపింది. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనున్నాయి. కొన్ని ఆప్షనల్, వొకేషనల్ సబ్జెక్టుల పరీక్షలు రెండు గంటల పాటు (10.30-12.30) https://www.cbse.gov.in/పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

## అయ్యప్ప స్వామి 16వ వార్షికోత్సవ ఆరాధన మహోత్సవం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు గ్రామంలోని సగిలేరు ఒడ్డున వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం నందు వెలసిన హర హర పుత్రుడు అయ్యప్ప స్వామి విగ్నేశ్వరుడు సుబ్రమణ్య స్వామి మాలికాపురత్తమ్మ 16వ ఆరాధన మహోత్సవం కార్యక్రమం పప్పి రెడ్డి సీతారాం రెడ్డి ధర్మపత్ని వెంకటలక్షుమ్మ గారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాతు స్వామి వారి 16 సంవత్సరము ఆరాధన మహోత్సవ కార్యక్రమం కలసపాడు మండలం లోని ప్రజలు అయ్యప్ప స్వామి మాల దారణ దరించి స్వామివారి కృపా కటాక్షలు చాలా మంది భక్తులు పొందారని ఆయన తెలిపారు అభిషేకాలు హెూమాలు పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ మహోత్సవం అయ్యప్ప స్వామి కలసపాడు గ్రామ పురవీధుల గుండా గ్రామహెూత్సవం కోలాటం నృత్య కార్యక్రమం అయ్యప్ప స్వామి భక్తులు మరియు గ్రామప్రజలు పాల్గొని ఈ కార్యక్రమని ఘనంగా నిర్వహించారు.

## డిగ్రీ ఫలితాలలో లేపాక్షి విద్యార్థుల విజయభేరి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎంఆర్ కాలనీలోని లేపాక్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు యోగి వేమన యూనివర్సిటీ కడప వారు శనివారం విడుదల చేసిన డిగ్రీ 2,4 సెమిస్టర్ ఫలితాలలో విజయభేరి మోగించారని కరస్పాండెంట్ రాఘవరెడ్డి, ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో కళాశాల విద్యార్థులు 4వ సెమిస్టర్ లో బిఎస్సీ కంప్యూటర్స్ విభాగంలో 10 జీపిఏకు గానూ మల్లేశ్వరి 9.8, షాహీన్ 9.4, దస్తగిరి 9.4, బికాం కంప్యూటర్స్ విభాగంలో జువేరియా 9.45, పాల్గుణ 9.35, ఆయిషా 9.25, 2వ సెమిస్టర్ ఫలితాలలో బిఎస్సీ కంప్యూటర్స్ విభాగంలో గురు పల్లవి 9.42, భాగ్యశ్రీ 9.17, బికాం కంప్యూటర్స్ విభాగంలో కరిష్మా 9.42, కుందవ 9.08 జీపిఏతో సాధించారని వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను వారితో పాటు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## దళితుల భూ సమస్యను పరిష్కరించుకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### సిపిఐ వెంకట శివ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీఖాన్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నాడు భూమి కోసం నాలుగు, ఐదు సంవత్సరాలు అధికారుల చుట్టూ తిరిగి, పోరాడి రిరే నిరాహార దీక్షలు, 6,రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షలు చేసి2005లో సాధించుకున్న భూమిని,15 సంవత్సరాలు సాగు చేసుకున్న తర్వాత పెద్దలు దానిని ఆక్రమించారని, నేడు అదే భూమి కోసం మళ్లీ పోరాటం చేస్తున్నామని13 రోజులుగా రిలే దీక్షలు చేస్తా ఉంటే అధికారులలో స్పందన కరువైందని, దళితుల సమస్యలు పట్టడం లేదని, అధికారులు దళితుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తిరగబడతారని అవి తీవ్ర రూపం దాల్చగాముందే వాటిని పరిష్కరించాలని, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్ లు అన్నారు. శనివారం దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో కడప ఆర్డీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 13వ రోజు వారు ప్రారంభించారు సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచమంతా అభివృద్ధిలో పరుగులు పెడతా ఉంటే దళితులు మాత్రం అన్యాయానికి అక్రమాలకు గురవుతూ పాతాళానికి తొక్కా పడుతున్నారని, ఇవి ఎంతో కాలం చెల్లవని, ప్రజలు తిరగబడితే రాజులు అధికారం ఏమై పొఇందో చరిత్ర సాక్షం చెబుతుందన్నారు. దళితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మేము సిపిఐ, కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని, భవిష్యత్ కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పాల్గొంటామని దళితుల భూమి దళితులకు చెందేంతవరకు మీతో పాటు వెన్నంటు ఉంటామని తెలిపారు. దీక్షలో కూర్చున్న వాళ్లు ఓబులేసు, దివాకర్, వెంకటసుబ్బయ్య, చిన్న సుబ్బయ్య, బాలకృష్ణ. కార్యక్రమంలో, మహిళా సంఘం నాయకురాలు భాగ్యలక్ష్మి, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేశు, మడగలం ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 13న కడపలో రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.నాగేష్,యునస్ బాషా



**కడప టౌన్, మేజర్ న్యూస్:** ది కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్, ప్రకాశం జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ సాయి శ్రీనివాస గార్డెన్ నందు జులై 13న రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని ది కడప బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు నూనె నాగేష్, షేక్ యునస్ బాషా లు తెలిపారు.శనివారం మిస్టర్ ఫిట్ జిమ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. మొదటగా పోటీలకు సంబంధించిన ట్రోఫీలను, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమం చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ పోటీలు, మోడలింగ్ రాంప్ పోటీలు కూడా ఉంటాయన్నారు. రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలో నిర్వహిస్తున్నామని ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి సుమారు 300 మంది బాడీ బిల్డర్లు పాల్గొనవచ్చని అంచనా అన్నారు. సౌత్ ఇండియాలో ఇచ్చే విధంగా నగదు బహుమతులు ఇస్తున్నామని సుమారు రూ. 12 లక్షలు ఈ పోటీలకు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ పోటీలలో పాల్గొనే బాడీబిల్డర్లకు జడ్జిలకు అఫీషియల్స్ లకు మూడు పూటలా భోజన వసతి ఉంటుందన్నారు. పోటీలకు వివిధ జిల్లాల నుంచి క్వాలిఫైడ్ రెఫరీలు న్యాయ నిర్ణయాలుగా ఉంటారని, ముఖ్యంగా ఈ పోటీలకు పర్యవేక్షరించడానికి జాతీయ రేఫరీగా ప్రభాస్, వెంకటేష్ లాంటి సినీతారల ట్రైనర్ ఈశ్వర్ మాస్టర్ కూడా ఉంటారని తెలిపారు.

**బాడీ బిల్డింగ్ పోటీల వివరాలు**

బాడీ బిల్డింగ్ 9 విభాగాలు. మెన్స్ ఫిజిక్స్ 2 విభాగాలు .మాస్టర్స్ క్యాటగిరి 1 విభాగము. ఫిజికల్ ఛాలెంజెడ్ 1 విభాగము. మోడలింగ్ రాంప్ లేడీస్ 2 విభాగాలు .మోడలింగ్ రాంప్ జెంట్స్ 3 విభాగాలు మరియు బెస్ట్ ఫోసర్ 1 విభాగం పోటీలు ఉంటాయి అని తెలిపారు.. ప్రతి విభాగంలో ఐదు మందికి నగదు బహుమతి సర్టిఫికెట్ . మోమెంటోస్. మెడల్స్ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ ఇ.వి కుమార్, సీనియర్ బాడీ బిల్డర్ లు రషీద్ మహారాజ్, ఆర్గనైజింగ్ చైర్మన్ ఎస్ఎండి తాహీర్, మెరీన్ కుమార్,నరసింహులు కుమార్, విజయ్ కుమార్, నాగేంద్ర పాల్గొన్నారు

## మిషన్ వాత్సల్య లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంంగా చిల్డ్రన్ హెూమ్ ఫర్ బాయ్స్, బాలసదనం , శిశు గృహం నందు స్పెషలిస్ట్ వైద్యాధికారులు జిల్లా బాల భవిత కేంద్రం,ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ,కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .నాగరాజు ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరం నందు కళ్ళ, ముక్కు, చెవి, పన్ను తదితరాలను వైద్యులు పరీక్షించారు.అలాగే మానసికముగా, శారీరకముగా బాధపడుతున్న బాలురను పరీక్షించారు. ఆరోగ్యం బాగుగా లేని పిల్లలను తదుపరి చికిత్స కోసం హయ్యర్ సెంటర్స్ కు రిఫర్ చేశారు.ప్రతి ఒక్కరి ఆరోగ్యం పరిస్థతిని వైద్యులు అడిగి తెలుసుకొని తగు వైద్య సలహాలు, సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమమునకు ఆర్.బి.ఎస్.కె. ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఎస్.రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిల్డ్రన్ హెూమ్ బాయ్స్ కడప, సూపరింటెండెంట్ వీరయ్య, స్పెషలిస్ట్ వైద్యాధికారులు రిమ్స్ కడప, ఆర్.బి. ఎస్.కె. నవీన్ కుమార్, జిల్లా బాల భవిత కేంద్రం సర్వజన ఆస్పత్రి, సిబ్బంది హాజరయ్యారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక కొర్రపాడు రోడ్డు లోని కె సి పుల్లయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో శనివారం పట్టణానికి చెందిన శ్రీ శ్రీ హెూలిస్టిక్ ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో వైద్యులు రాజశేఖరశర్మ, బి.ఎల్. ఎన్.రెడ్డి, హరీష్ బాబు, నాగశేఖర్ రెడ్డి విచ్చేసి కార్డియాలజి, ఆర్థో, జనరల్ మెడిసిన్ సేవలు అందించగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు నిర్వహించుచున్నారు. అవసరమైన వారికి ఈసిజి నిర్వహించడంతో పాటు మందులు అందజేశారు. మెరుగైన చికిత్స అవసరమైన వారిని స్థానిక గాంధీ రోడ్డు లోని ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు శ్రీశ్రీ హెూలిస్టిక్ ఆసుపత్రి వారికి, కెసి పుల్లయ్య పౌండేషన్ ఛైర్ పర్సన్ కృష్ణవేణమ్మ, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

**FATHER NAME CHANGE**

Pallam.Bhavya Chandana daughter of Pallam Siva Sankar had got mistake in her father name as Pallam Siva Shankar in her 10th Mark list . Who had studied in The hyderabad public school kadapa.

## పాలిసెట్ కౌన్సెలింగ్ వాయిదా

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశా లకు నిర్వహించే పాలిసెట్ కౌన్సెలింగ్ వాయిదా పడింది. కళాశాలలకు అనుమతుల జారీలో జాప్యం జరుగుతుండడంతో వాయిదా వేశారు. మొ దట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20 నుంచి కౌన్సెలింగ్ ప్రా రంభం కావాల్సి ఉండగా.. ఇప్పుడు దీన్ని 30కి వాయిదా వేశారు. గత ఏప్రిల్ 30న పాలిసెట్ నిర్వహించగా.. ఈ ఫలితాలను మే 14న విడుదల చేశారు. పాలిసెట్కు 1,39,840 మంది హాజరుకాగా.. 1,33,358 మంది అర్హత సాధించారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం




**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్:** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజల కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికా రులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## మద్యం సేవించి వాహనం నడపరాదని హెల్మెట్ ధరించి మీ ప్రాణాలను కాపాడుకోండి,..!

### అర్బన్ సిఐ రాజగోపాల్ యాదవ్, అర్బన్ ఎస్సైలు సత్యనారాయణ, జయరాం రెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** మద్యం సేవించి వాహనం నడపరాదని వాహనాలు నడిపేటప్పుడుహెల్మెట్ ధరించి మీ ప్రాణాలను కాపాడుకోవాలని అర్బన్ సిఐ రాజగోపాల్ యాదవ్. తెలిపారు. రాజశ్రీ కడప జిల్లా %ూా జు. +%. అశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఉత్తర్వుల మేరకు మైదుకూరు సబ్ డివిజనల్ ఆఫీసర్ జి. రాజేంద్రప్రసాద్ గారి ఆధ్వర్యంలో బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ యాదవ్, అర్బన్ ఎస్ఐ లు సత్యనారాయణ, జయరామిరెడ్డి మరియు సిబ్బంది తో కలసి బద్వేలు పట్టణము లోని మైదుకూ రు రోడ్డు పోలేరమ్మ గుడి వద్ద వాహనదారులకు ఆటో కార్మికులకు ట్రాఫిక్ పై గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వాహనదారులు ఉద్దేశించి వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు మద్యం సేవించి వాహనం నడపరాదని అదేవిధంగా హెల్మెట్ ధరించి మీ ప్రాణాలను కాపాడుకోవాలని వారు అదేవిధంగా వాహనదారులు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మర తెలిపారు. వాహనాల నడిపేవారు ఎక్కడపడితే అక్కడ వాహనాల నిలబెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే వారిపై తగిన చర్యలు చేపడతామన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన సమాచారం ఏదైనా యెడల పోలీసులకు 112 ఫోన్ చేసి తెలియజేయవలెనని వాడు కోరారు. అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్‌పై అవగాహన ఏర్పరచుకోవాలి

### సీఐ మోహన్




**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** వాహనదారులు ట్రాఫిక్ పై అవగాహన కలిగివుండాలని , రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని ప్రజలకు ఖాజీపేట సిఐ మోహన్ సూచించారు. శనివారం నాడు ఖాజీపేట బస్టాండ్ లో సీఐ మోహన్ ప్రజలకి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మోహన్ మాట్లాడుతూ వాహ నాన్ని నడిపే ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని , ప్రమాదాలు ఎటువైపు నుండి ఎలా వస్తాయో ఎవరూ ఊహించలేమని కనుక మనం వాహ నం నడుపుతున్నప్పుడు భద్రతాప్రమాణాలను పాటిస్తూ అప్రమత్తం గా ఉండా లనీ మనకోసం ఇంటివద్ద మన కుటుంబం ఎదురు చూస్తుంటుందనే విషయం గుర్తుంచుకోవాలని మనకేదైనా ప్రమాదం జరిగితే మన కుటుంబం వీధిపా లవుతుందన్న విషయాన్ని మనసులో ఉంచుకుని వాహనాన్ని నడపాలని వాహన దారులకు ప్రజలకు సూచించారు. తదనంతరం ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో ప్రమాద సూచికలను మరియు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం నేరం అనే సూచిక బోర్డ్లను జాతీయ రహదారి 40 రోడ్డు నందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిఐ మోహన్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సగిలేరు గురుకుల పాఠశాలను తరలించడాన్ని తక్షణం నిలిపివేయాలి

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజకవర్గంలోని బి. కోడూరు మండలంలోని సగిలేరులో ఉన్న గురుకుల పాఠశాలను బ్రహ్మంగారిమఠం మండలంలో ని తోట్లపల్లి గ్రామ సమీపంలో ఉన్న మహా గురుకుల పాఠశాలకు తరలించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్య దర్శి దేవసాని ఆదిత్య రెడ్డి తీవ్రంగా విమర్శించారు. సగిలేరు గురుకుల పాఠశా లపై చుట్టుపక్కల పోరుమామిళ్ల, కలసపాడు, శ్రీ అవధూత కాశినాయన బి. కోడూరు మండలాల విద్యార్థులు ఆధారపడి ఉన్నారని, ఈ పాఠశాల ద్వారా చాలామంది విద్యార్థులు ఉత్తమ స్థాయికి ఎదిగినట్టు తెలిపారు. విద్యార్థుల ప్ర యాణ సౌకర్యాలు, భద్రత, ఇతర మౌలిక సదుపాయాలు పరిగణలోకి తీసుకో కుండా తరలింపు నిర్ణయం తీసుకోవడం విద్యార్థుల భవిష్యత్తును ఖతం చేసే చర్యగా అభివర్ణించారు. ప్రస్తుతం బ్రహ్మంగారిమఠం మండలంలోని మహా గురు కుల పాఠశాలలో ఇప్పటికే 500 మంది విద్యార్థులు (200 కొత్త అడ్మిషన్లు, 300 పాత విద్యార్థులు) చదువుకుంటున్నారు. ఇప్పుడు సగిలేరు గురుకుల పాఠశాల నుండి విద్యార్థులను కూడా కలిపితే మొత్తం సంఖ్య 900 మందికి పైగా అవు తుంది. కానీ అక్కడి మౌలిక వసతులు మాత్రం దీనికి తగినవి కావని తెలిపారు. సదరు పాఠశాలలో కేవలం 14 క్లాస్‌రూములు, 20 బాత్రూంలు మాత్రమే ఉం డటం వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందో ళన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో సగిలేరు విద్యార్థులను మహా గురుకుల పాఠశాలకు తరలించడం ద్వారా వారు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హితవు పలికారు. అందువల్ల సగిలేరు గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని, వెంటనే తరలింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని జిల్లా కలెక్టర్ గారు, జిల్లా ఉన్నత విద్యా శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వి ద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు.

## బెంగళూరు చెందిన తిరుమల ట్రస్ట్ వారి సేవలు అభినందనీయం..!

### విద్యార్థుల చదువు నిమిత్తమై ప్రత్యేక నిధులు కేటాయింపు. - 21,22 వార్డ్ ఇంచార్జ్ మాచుపల్లి లక్ష్మీదేవి ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బెంగళూరు చెందిన తిరుమల ట్రస్ట్ వారి సేవలు అభినందనీయ మనీవిద్యార్థుల చదువు నిమిత్తమై ప్రతి సంవత్సరం ప్రత్యేక నిధులు వేచించి విద్యార్థులకు ప్రతి సంవత్సరం నోట్ బుక్స్ వివిధ పరి కరాలు అందజేయడం సంతోషదాయకమని 21,22 వార్డ్ ఇంచార్జ మాచుపల్లి లక్ష్మీదేవిఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగళూరు పట్టణానికి చెందినతిరుమల ట్రస్ట్ వారి సహకారంతో ప్రతి సంవత్సరం బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టడంలో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లోనిమహమ్మద్ కాలనీ రాజీవ్ విద్యా మిషన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రిని నోటు పుస్తకాలను శనివారం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, వల్లంకొండు ధనలక్ష్మి, ముచ్చర్ల సుజాత,మెంటా సౌజన్య లక్ష్మీల ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూరజ్ జువెలర్స్ మహమ్మద్, 21, 22 వార్డుల ఇన్చార్జ్ మాచుపల్లి లక్ష్మీదేవి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా బద్వేల్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో విద్యాసామాగ్రి అందజేయడం చాలా సంతోషకరమన్నారు, అనంతరం లక్ష్మీదేవి తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో మరికొందరు స్వచ్ఛంద సేవా సంస్థ వారు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించే విధంగా కృషి చేయాలని వారు పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి,కమలమ్మ, బి,విజయమ్మ, డి.సుబ్బారాయుడు, వెంకటసుబ్బయ్య, ఆర్ శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు పెన్నులు :**

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పెన్నులనుఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత వితరణ వారి చేతుల మీదుగా పలువురికి అందజేశారు

**బిస్కెట్లు వితరణ :**

పాఠశాలలో చదివె చిన్నారులకు 21, 22 వార్డ్ ఇంచార్జ్ మాచుపల్లి లక్ష్మీదేవి సహకారంతో పలువురికి బిస్కెట్లు వితరణ కార్యక్రమాన్ని వారి చేతులు మీదుగా అందజేశారు, రాబోవు రోజుల్లో పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి కలగా

# డంపింగ్ యార్డ్ స్థల సేకరణ






**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మున్సిపాలిటీ డంపింగ్‌యార్డ్ స్థల సేకరణ కలగా మారింది ఈ మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ స్థలం లేక చెత్త చదరం వేస్టేజీ ని అంతా కడప రోడ్డులోనే ఓ ఖాళీ స్థలంలో వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. గాలి అధికంగా ఉన్న సమయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న డంపింగ్ యార్డ్ స్థానంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వేస్టేజ్ వస్తువులు ఎగిరి పొలాల్లోకి, ఇళ్లల్లోకి వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లో పారిశుధ్య కార్మికులు ఇంటింటి నుంచి సేకరించిన కసువు వేస్టేజ్ వస్తువులు ప్లాస్టిక్ కవర్లు వాటిని పారిశుధ్య వాహనాలలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న కడప రోడ్డులోని డంపింగ్ యార్డ్ స్థలానికి చేరవేస్తూ ఉన్నారు. అయితే శాశ్వతమైన డంపింగ్ యార్డ్ స్థలం లేక ఎర్రగుంట్ల మున్సిపాలిటీ ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ ఉన్నట్లు తెలుస్తోంది.

**13ఏళ్లు కావస్తున్న ఇంతవరకు డంపింగ్‌యార్డ్ స్థలం సేకరణ శూన్యం**

ఎర్రగుంట్ల గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా 2012 సంవత్సరంలో మారింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 13 సంవత్సరాలు కావస్తున్న శాశ్వత డంపింగ్ యార్డ్ స్థల సేకరణ ఇప్పటివరకు జరగలేదు. మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు 8 వేల గృహాలు ఉండేవి, ప్రస్తుతం 11000 గృహాలు, 42,000 జనాభాతో విస్తరించి ఉంది. అంతేగాక పారిశుద్ధ కార్మికులు కూడా పరిమితికి మించి అధికంగా ఉన్నారు . ఎర్రగుంట్ల మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు అప్పట్లో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి హయాంలో పెద్దనపాడు గ్రామం పరిధిలో ఐదు ఎకరాలు స్థలమును డంపింగ్ యార్డ్ స్థలము కోసం చూశారు. ఈ డంపింగ్ యార్డ్ స్థలములో అప్పుడు వేస్ట్ జనరేషన్ బయో ప్లాంట్ ఏర్పాటు కూడా నిధులు మంజూరు అయినవి. అయితే అప్పుడు ఆ పెద్దనపాడు గ్రామస్తులు ఇక్కడ డంపింగ్ యార్డ్ వద్దంటూ హైకోర్టుకు ఆశ్రయించారు. ఆ డంపింగ్ యార్డ్ కోసం ఏర్పాటుచే స్థలం కోర్టులో పెండింగ్లో ఉంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎర్రగుంట్ల మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్స్ స్థల సేకరణ కలగా మారిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. డంపింగ్ యార్డ్ స్థల సేకరణ జరగకపోవడంతో మున్సిపాలిటీ నుంచి వస్తున్న వేస్టేజ్ అంతటిని తాత్కాలికంగా కడప రోడ్డులోనే ఖాళీ స్థలంలో వేస్తూ ఉన్నారు.

- 13ఏళ్లుగా డంపింగ్ యార్డ్‌కు నోచని ఎర్రగుంట్ల మున్సిపాలిటీ
- ప్రస్తుతం వేస్టేజ్‌ని ప్రొద్దుటూరు డంపింగ్ యార్డ్‌కు తరలింపు
- సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారుతున్నా డంపింగ్‌యార్డ్ స్థల సేకరణ శూన్యం
- రూ. కోట్లలో ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి నిధులు

**అభివృద్ధికి నిధులు పుష్కలం**

ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి అభివృద్ధి పనులు జరగడానికి స్థానిక జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పుష్కలంగా మంజూరు చేయిస్తు న్నారు. అభివృద్ధి పనులు జరుగుతూ ఉన్నాయి. ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి 15 ఫైనాన్స్, డిఎంఎఫ్ ఫండ్, స్టేట్ జనరల్ ఫండ్, స్టేట్ ఫండ్, జనరల్ ఫండ్ ల నుంచి నిధులు మున్సిపాలిటీ అందుతూ ఉన్నాయి. అంతేకాక ఎర్రగుంట్ల మున్సిపల్ ప్రజలకు శాశ్వతంగా నీటి సరఫరా అందించడానికి ప్రపంచ బ్యాంకు నుంచి 110 కోట్ల రూపా యలు నిధులను కూడా మంజూరు చేయించారు. ఆ పనులకు గాను ప్రస్తుతం టెండర్ల దశలో ఉన్నాయి. నిధులు పుష్కలంగా ఉన్నా డంపింగ్ యార్డ్ స్థలం మాత్రం సమస్యగా మారిందని మున్సిపల్ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



**ప్రొద్దుటూరు డంపింగ్ యార్డ్‌కు వేస్టేజ్ తరలింపు : కమిషనర్**

ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో నుంచి వస్తున్న వేస్టేజ్‌ను ప్రొద్దుటూరు డంపింగ్ యార్డ్‌కు తరలించడానికి అనుమతులు వచ్చాయి. ఇలా కొద్దిరోజులు పొద్దు టూరు డంపింగ్‌యార్డ్‌కు తరలించి తర్వాత కడప డంపింగ్ యార్డ్‌కు ఎర్రగుంట్ల మున్సి పల్ పరిధిలో వేస్ట్ చేసినంత తరలిస్తాం, అక్కడ వేస్ట్ జనరేషన్ ప్లాంట్ ఏర్పాటు అవు తుంది ఆ ప్లాంట్ కు ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోనే వేస్ట్‌చేసి తరలిం చడానికి జిల్లా అధికారుల నుంచి అనుమతులు వచ్చాయని కమిషనర్ శేషఫణి అన్నారు. ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పలుచోట్ల డంపింగ్ యార్డ్ స్థలం పరిశీలించామన్నారు.

## ప్రారంభమైన ఆషాడ మాస నరసింహస్వామి పూజా కార్యక్రమాలు





బద్వేల్ మేజర్ న్యూస్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఆషాడమాసం ప్రారంభంతో వైభవంగా స్వయంభు లక్ష్మీనరసింహస్వామి అభిషేకం పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగానిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం నరసింహస్వామి అమ్మవారు దేవత మూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడు తూ 5/07/2025 వ తేదీన స్వాతి నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం కనుక శనివారము ఆషాడమాసం స్వాతి నక్షత్రం అరుదుగా వస్తుందనీ, ఆ రోజున స్వామి వారి అభి షేక పూజాది కార్యక్రమాలు చూసిన స్వామివారిని దర్శనం చేసుకున్న భక్తులకు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారము గాని సమస్యలు ఋణవిముక్తి, పూర్వజన్మ పాపకర్మ దోషాలు, తొలగిపోతాయని అన్నారు. నవ గ్రహాలు కూడా శాంతించపడతాయని కావున ప్రతి ఒక్కరు స్వామి వారి అభిషేక పూజాది కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న ఎడల పాల్గొని మీ కోరికలను ఎన్నో ఏళ్లకు పరిష్కారం కానీ పనులను స్వామి వారికి విన్నపించుకుని సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరని తెలియ జేశారు, తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగినది అన్నదాన కైంకర్యం నిర్వహించిన వారు నెల్లూరు జిల్లా దుత్తలూరు గ్రామానికి చెందిన రాచూరి రవీంద్ర ధర్మపత్ని ఆదిలక్ష్మి గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాత్ర విభజించలేనిది

### ఎస్ కేఆర్ మహిళా కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి

### ఏఐ అప్లికేషన్స్ పై ఆన్లైన్ వర్క్‌షాప్



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) పాత్ర నిత్య జీవితంలో విభజించలేనిదని ఎస్ కేఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఏఐ అప్లికే షన్స్‌పై ఆన్లైన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ ఆన్లైన్ ద్వారా డాక్టర్ కృష్ణవేణి ప్రసంగిస్తూ పలు అంశాలపై అవగాహన కల్పించారు. పరిశోధనలు, బహుళ జాతి సంస్థలకు పరిమితమైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. దీన్ని ఉపయోగించడం ద్వారా అనేక సమస్యలను సులువుగా పరిష్కరిం చేందుకు దోహద పడుతుందన్నా రు. ఏ పని కావాలన్నా సిరి, అలెక్సా లేక గూగుల్ అసి స్టెంట్‌ని అడిగేయడం బాగా అలవాటైం దన్నారు. అవి పనిచేసేది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సాయంతోనే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు కిరణ్మయి, షఫివుద్దీన్, నాగలక్ష్మిదేవి, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ, సుధాకర్, ప్లేస్మెంట్ అధికారి అరవింద్ పాల్గొన్నారు.

## శ్రావణ మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

### గండి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జె.వి.సుబ్బయ్య

### ఏర్పాట్లకు జులై 2న ధర్మకర్త మండలి సమావేశం

చక్రాయపేట మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం శ్రావణ మాస ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జె.వి.సుబ్బయ్య అన్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించి ప్రత్యేక పూలు, విద్యుత్ దీపాల అలంకరణ, పందిర్లు, భారికేడ్లు, స్వాగత ఆర్చులు, భజంత్రీల ఏర్పాట్లకు సీల్డ్ టెండర్, తాత్కాలిక అంగళ్ల నిర్వహణకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఉత్సవ ఏర్పాట్లకు సంబంధించి చర్చించేందుకు జులై 2న ధర్మకర్త మండలి సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు.

## ఎగువ లింగాల హైస్కూల్లో సంసిద్ధత మేళా



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని ఎగువ లింగాల ప్రాథమిక పాఠశాలలో శనివారం అనగా 28-06-2025 పాఠశాల సంసిద్ధతా మేళా (స్కూల్ రెడీనెస్ మేళా) నిర్వహించడం జరిగింది. ఎంఈఓ ఆధ్వర్యంలో రిబ్బన్ కటింగ్ చేశారు. ఎంఈఓ రామకృష్ణ మాట్లాడుతూ ఈ మేళాలో 1వ తరగతిలో చేరిన విద్యార్థుల సామర్థ్యాలను వివిధ అంశాల వారిగా పరీక్షించడం జరిగింది. ఈ మేళాలో ఒకటి రెండు తరగతి పిల్లలను వన్1, 2, 3, లను బొమ్మలు ద్వారా చూపించి నేర్పించడం, అ ఆ ఇ ఈ లాంటి పదాలను కూడా అచ్చులను చూపించి పిల్లలకు అర్థమయ్యేలా నేర్పించడం, జరిగిందని ఆయన అన్నారు. ఎగువ లింగాల హై స్కూల్,హెచ్ఎం,ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు వారంతకు వారే మేము స్కూల్ కి వెళ్లి వస్తాం మమ్మీ డాడీ అనేలా స్కూలు ఉపాధ్యాయులు వారిని అలా ప్రోత్సహించేలా నేర్పించడం జరిగిందన్నారు. అలాగే ఈ ప్రోగ్రాం ఆగస్టు 3 వ తేదీ వరకు ఈ ప్రోగ్రాం జరుగుతుందని ఎంఈఓ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి రామక్రిష్ణయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లు ప్రసాద్, ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, స్టేట్ ప్రోగ్రాము అసోసియేటర్ పల్లవి, స్కూల్ కమిటీ చైర్మెన్ లక్షుమయ్య,పాఠశాల ప్రధానోపాధ్యములు ద్వారకనాథరెడ్డి, రాఘవేంద్రమ్మ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, ఎంఆర్‌సి, సిబ్బంది, పాల్గొనడం జరిగింది.

# సమయపాలన పాటించాలి

## ఎర్రగుంట్ల అర్బన్ హెల్త్ కేంద్రాన్ని పరిశీలించిన డిపిఎంఓ



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ప్రభుత్వ వైద్య ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని జిల్లా ప్రోగ్రాం మెడికల్ అధికారి డాక్టర్ శశిభూషణ్ రెడ్డి తెలియ జేశారు. శనివారం ఎర్రగుంట్ల పట్టణంలో ఉన్న అర్బన్ పబ్లిక్ హెల్త్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెంచాలన్నారు. రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో పలు విభాగాలను రికార్డులను పరిశీలించారు. తరువాత టీబీ ముక్త భారత్ అభియాన్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథరెడ్డితో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేడ్కర్ గురుకులాన్ని సగిలేరులోనే కొనసాగించాలి

## ప్రజాసంఘాల ఐక్య వేదిక

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ వైయస్ఆర్ కడప జిల్లా బద్వేలు నియోజక వర్గం బి. కోడూరు మండలంలోని సగిలేరు డ్యామ్ వద్ద గల బిఆర్ అంభేడ్కర్ గురుకులం గత ముప్పై సంవత్సరాలకు పైగా ఎంతో మంది విద్యార్థులను ఉద్యోగులుగా, అధికారులుగా తీర్చి దిద్దిన గొప్ప గురుకుల విద్యా సంస్థ ప్రస్తుతం ఆ విద్య సంస్థను ఎటువంటి సమస్యలు లేకపోయినా అక్కడి నుండి తరలించి మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠంలోని మహా గురుకులంలో కలిపి వేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది. గత 30 సంవత్సరాలుగా ఎటువంటి సమస్యలు లేని సగిలేరు పాఠశాలను అనేక సమస్యలతో ఉన్న బ్రహ్మంగారిమఠం మహా గురుకులంలో కలపడం సరైన నిర్ణయం కాదన్నారు. ప్రభుత్వం వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ అలాగే గురుకులాల ప్రిన్సిపల్ సెక్రటరీలు మరో మరోమారు పునరాలోచించి పేద బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేయకుండా గురుకుల పాఠశాల కళాశాలను యధావిధిగా సగిలేరులోనే కొనసాగించాలని పోరుమామిళ్లలోని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ యంబడి ఈశ్వర్ వివిధ ప్రజాసంఘాల నాయకులు శనివారం అంబేద్కర్ భవనంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమస్య మూలాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్‌గా యంబడి ఈశ్వర్‌ను, కో కన్వీనర్లుగా ముత్యాల ప్రసాదరావు, భైరవప్రసాద్, రవికుమార్, పిడుగు మస్తాన్, గుడిమే సునీల్ కుమార్, పోగు యోహాన్ ఎర్రబల్లి ప్రసాద్, వీరయ్య, నారి పోగు మనోజ్‌లను, గౌరవ సలహాదారులుగా బండి ఓబులేసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో



మానవ హక్కుల సంఘం నాయకులు ముత్యాల ప్రసాదరావు వైఎస్ఆర్ కడప జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి ఓబులేసు సిపిఐ నాయకులు రవికుమార్, పిడుగు మస్తాన్ సిపిఎం నాయకులు భైరవ ప్రసాద్, దళిత వేదిక రాష్ట్ర నాయకులు వద్దేపోగు యోహాన్, ఎంఆర్పిఎస్ నాయకులు మనోజ్, సింగరయ్య, మాల మహానాడు నాయకులు కిరణ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరయ్య కలసపాడు మండలం సిపిఐ నాయకులు గుడిమే సునీల్‌కుమార్ బి.కోడూరు మండల సిపిఐ నాయకులు ప్రసాద్ ఎన్జీవో సంఘం నాయకులు దాసరి పల్లె పౌలు కాశినాయన మండలం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు శేషంకుమార్, వరికుంట్ల భాస్కర్, వరికుంట్ల శేఖర్, విజయ్ మాల మహానాడు కార్యకర్తలు నాగరాజు, రాజు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని జడ్పీటీసీ తనిఖీ

## మౌలిక వసతులపై ఆరా



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక గురుగు వీధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి తనిఖీ నిర్వహించారు. శనివారం అంగన్వాడీ కేంద్రంలో మౌలిక వసతులపై ఆరా తీశారు. ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలు పిల్లల తల్లిదండ్రులకు సక్రమంగా అందుతున్నాయా? అనే వాటిని అడిగా తెలుసుకున్నారు. ఎవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని జడ్పీటీసీ, అంగన్వాడీ టీచర్ ని సూచించారు. మండల గ్రాంట్ నిధుల కింద అంగన్వాడీ కేంద్రంలో మౌలిక వసతులు, ఇతరత్రా పనులను ఎంపిటిసి పద్మారాజ్ కుమార్ పూర్తి చేశారు. పనులపై జడ్పీటీసీ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హసీన పాల్గొన్నారు.

# కెసి కెనాల్‌కు తక్షణం నీరు ఇవ్వండి!

## 2.95 టిఎంసి సామర్థ్యంతో రాజోలు జలాశయాన్ని నిర్మించాలి

## వైఎస్ఆర్సిపి నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం డిమాండ్

కడప - మేజర్ న్యూస్ శ్రీశైలం జలాశయం నుంచి తక్షణం కె.సి కెనాల్, ఎస్ఆర్ బిసి, వెలుగోడులకు నీరిచ్చి రైతాంగాన్ని కాపాడాలని వైఎస్ఆర్సిపి నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యంవెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. కడప నగరంలోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం జలాశయంలో 841 అడుగులకు చేరితే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు ఇవ్వచ్చని కానీ నిబంధన మేర శ్రీశైలంలో 854 అడుగులకు నీరు చేరిన వెంటనే కె.సి కెనాల్, ఎస్. ఆర్. బి. సి, వెలుగోడు లకు తక్షణం నీరు ఇవ్వాలని ఉన్నప్పటికీ శ్రీశైలంలో 867 అడుగుల మేర నీరు చేరినా, కూటమి ప్రభుత్వం నీరు విడుదల చేయకపోవడం రైతాంగ వ్యతిరేక చర్య అని ఆయన నిశితంగా విమర్శించారు. తక్షణం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు వదిలి కె.సి కెనాల్‌తో పాటు ఎస్. ఆర్‌బిసి, లకు నీరు వదిలి గోరుకల్లు, ఔ కు, గండికోట, మైలవరం రిజర్వాయర్లను నీటితో నింపాలని, వెలుగోడు జలాశయాన్ని నింపి ఎస్సార్ - 1, ఎస్సార్- 2 లతోపాటు బ్రహ్మం సాగర్ జలాశయాన్ని నింపాలని ఆయన రైతాంగం తరపున డిమాండ్ చేశారు. రాజోలు జలాశయాన్ని 2.95 టిఎంసి సామర్థ్యంతో నిర్మిస్తామని 18- 01- 2025 న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైయస్సార్ కడప జిల్లా, మైదుకూరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా హామీ ఇచ్చినందున తక్షణం రాజోలు జలాశయాన్ని నిర్మించి వైఎస్ఆర్ కడప జిల్లాలో




92వేల ఎకరాల కె.సి ఆయకట్టు కింద ఇరుగారు పైర్లు పండించుకునే విధంగా వీలు కల్పించాలని ఆయన వివరించారు. వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిఓఆర్‌టి. నెంబర్: 561 ద్వారా 2019 డిసెంబర్ 17న రాజోలు జలా శయాన్ని నిర్మించేందుకు రూ.1357.10 కోట్లు కేటాయించి అగ్రిమెంట్ కూడా చేసి 2021 మార్చిలో పనులను కూడా కాంట్రాక్టర్ కు అప్పగించినందున కూటమి ప్రభుత్వం రాజోలు జలశయాన్ని 2.95 టిఎంసి సామర్థ్యంతో తక్షణం నిర్మించాలని రెడ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు సింగమాల వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి దువ్వూరు మండల నేత ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందిని తొలగించాలి

## పంచాయతీ కార్యదర్శికి విన్నపం



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక ఇమామ్ నగర్ ప్రాంతంలో రెండు రోజులుగా తాగు నీటి ఇబ్బంది తలెత్తిందని, వీటిని తొలగించాలని పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డిని కోరారు. శనివారం పంచా యతీ కార్యాలయంలో ఆ ప్రాంతంలో నెల కొన్న సమస్యను టిడిపి యువనేత యాసిన్, ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వాటర్ స్కీమ్ సిబ్బందితో తాగునీరు సరఫరాపై ఆరా తీసారు. తాగునీరు సరఫరాపై సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు. సమస్య లేకుండా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. తాగునీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు.

# శ్రీఎన్టీఆర్ వైద్యసేవ సిబ్బందికి పెండింగ్ జీతాలు చెల్లించండి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప నగరంలోని రిమ్స్, జి జి హెచ్ నందు శ్రీ ఎన్టీఆర్ వైద్య సేవలో పనిచేస్తున్న వారికి గత రెండు నెలలుగా పెండింగ్లో వున్న వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డిలు, ఒక సంయుక్త ప్రకటనలో జిల్లా అధికారులను కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న ఎన్టీఆర్ వైద్య సేవ ఉద్యోగులకు వేతనాలు రాకపోవడం వల్ల తీవ్రమైనటు వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడిగితే ఎక్కడ తీసేస్తారనే, భయాందోళనకు



గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్పిటల్లో ఇదే పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు. అడిగితే తప్ప వేతనాలు రావని ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా అధికారుల దృష్టి తీసు కెళ్తే జీతం వస్తుంది లేకుంటే లేదన్నారు. అలాని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లితే కొద్దిమంది కాంట్రాక్టర్లు కక్షగట్టి దుర్మార్గంగా బెదిరించడం, చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రిమ్స్ లో పనిచేస్తున్న ఎన్టీఆర్ వైద్య సేవ ఉద్యోగులకు ,పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు ఇవ్వాలని వారు కోరారు. వీటి పైన సోమవారం జరిగే గ్రీవెన్స లో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# ప్రజల కోసం అందుబాటులో బీటెక్ రవి

## పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల టీడీపీ కార్యాలయంలో మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి(బిటెక్ రవి) నిర్వహించిన ప్రజా దర్బార్‌లోలి ప్రజలు హాజరై తమ సమస్యలు బిటెక్ రవికి వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఒక్కొక్కరి సమస్యను ఓపికగా వింటు, సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను తక్షణమే ఆదేశించారు. ప్రతి ఒక్క సమస్యను పరిశీలిస్తూ, వాటికి తక్షణ పరిష్కారాలు సూచించిన బీటెక్ రవి చొరవ ప్రజల్లో విశ్వాసం నింపింది. ప్రజల మేలు కోసం నిరంతరం కృషి చేస్తున్న బీటెక్ రవి సేవా దృక్పథం ప్రజల్లో హర్షాతిరేకాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

## మోడీ ప్రభుత్వం అవినీతి రహిత, సంక్షేమ రామరాజ్యం కోసం కృషి

## బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు రామచంద్రారెడ్డి

చక్రాయపేట మేజర్ న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో కర పత్రాలు విడుదల చేశారు. అనంతరం కరపత్రాలు పంపిణీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. దేశ ఆర్థిక వృద్ధిరేటు 7 నుంచి 4 స్థానంలో నిలిచిందని, రక్షణ రంగంలో భారత సైనిక శక్తి ప్రపంచానికి చాటిందని, ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాద భూతాన్ని తిప్పికొట్టి పాకిస్తాన్ లోని 11 ఉగ్ర స్థావరాలు ధ్వంసం చేసినట్లు తెలిపారు. కిసాన్ సమ్మాన్ నిధి, గిట్టుబాటు ధర, వ్యవసాయ పరికరాలపై రాయితీ, ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన, పిఎం అవాస్ యోజన, జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, అవినీతి రహిత, సంక్షేమ రామరాజ్యం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అలాగే గరీబ్ కళ్యాణ్ యోజన కింద పేద ప్రజలకు



ఉచిత రేషన్ బియ్యాన్ని అందజేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా విద్య, వైద్య పరంగా అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాజారెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు దొంతుసుమన్, నాయకులు రవి యాదవ్, గంగిరెడ్డి, రామాంజనేయరెడ్డి, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవలో కిరికిరి వద్దు

## కోత పెడితే ఊరుకునేది లేదు

## కూటమి ప్రభుత్వానికి వేలూరు హెచ్చరిక



పులివెందుల మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద పంపిణీ చేయనున్న అన్నదాత సుఖీభవ పథకంలో ఎలాంటి కిరికిరి చేయవద్దని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే రైతు పెట్టుబడి కింద ప్రతి ఏటా 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. కానీ ఇంతవరకు నయా పైసా కూడా రైతులకు దక్కలేదన్నారు. ఇదిగో అదిగో అంటూ కాలం గడుపుతున్నాడని ఎద్దేవా చేశారు. వాస్తవానికి మే చివరిలో రైతులకు డబ్బు చెల్లించాల్సి ఉందన్నారు. కానీ జూన్ మొదటి వారము, 12వ తేదీ అన్నారు. వారు నిర్దేశించిన గడువు పూర్తయినా ఇంతవరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు కాలేదన్నారు. ఈ నెలాఖరకు పంపిణీ చేస్తామని అధికార పార్టీ నాయకులు చెబుతున్నా అందుకు స్పష్టత లేదన్నారు. జూలై మొదటి వారంలో చెల్లిస్తారన్న వార్తలు కూడా వినవస్తున్నాయన్నారు. ఖరీఫ్ సీజన్ మొదలు కావడం, అదును పదును కలిసి రావడంతో రైతులు కూడా వివిధ పంటలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. కానీ ఇంతవరకు మొత్తం వేయలేదని ఎప్పుడు వేస్తారో కూడా కూటమి ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో కోత పెడితే ఊరుకునేది లేదని ఆయన తీవ్ర స్థాయిలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం3 విడుదలగా చెల్లిస్తామని ఇదివరకే చంద్రబాబు ప్రకటించారన్నారు. ఈ లెక్కన ఏడాదికి 15000 చెల్లిస్తారని, కేంద్రం పిఎం కిసాన్ పథకం ద్వారా అందించే 6000 రూపాయలు కలుపుకుంటే మొత్తం 21000 అవుతుందన్నారు. కేంద్రం అందించే పీఎం కిసాన్ మొత్తం కాకుండా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏకంగా రెండు విడతలుగా కలిపి మొత్తం 20వేల రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం కూడా రైతు పెట్టుబడి సాయం కింద ఏటా 12,500 చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారన్నారు. అప్పుడు కూడా రైతులకు ఐదు వేల రూపాయలు కోత విధించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనే కూటమి ప్రభుత్వం చేస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యుత్ బిల్లుల చెల్లింపులు ఆదివారం చెల్లించవచ్చు. ఏడీఈ శ్రీకాంత్

**ఖాజీపేట మేజర్‌న్యూస్:** మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట మండల విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లించేందుకు ఆదివారం సైతం విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారు అనీ ఏడీఈ శ్రీకాంత్ తెలిపారు. శనివారం నాడు ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఖాజీపేట మండలములోని విద్యుత్ వినియోగదారులు తమ సర్వీసు మీద ఉన్న బకాయిలు చెల్లించటానికి ఆదివారం రోజు కూడా సాదారణ రోజుల మాదిరిగా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రములు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు తెరిచి ఉంచబడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా విద్యుత్ సిబ్బంది ఈ ఆదివారం రోజు విద్యుత్ బిల్లుల వసూలు ప్రక్రియలో పాల్గొంటారన్నారు. కనుక ప్రజలు గమనించి తమ సర్వీసు మీద ఉన్న బకాయిలు చెల్లించి విద్యుత్ సంస్థకి సహకరించాలనీ కోరారు. ముఖ్యంగా %ాజ ూ% కాలనీలలో ఉంటూ బకాయిలు ఉన్న వారు ఎటువంటి ఆలస్యం లేకుండా బిల్లులు చెల్లించి అపరాధ రుసుము నుండి ఉపశమనం పొందాలని కోరారు.

# మాజీ ప్రధాని పీవి ఆర్థిక మాంత్రికుడు, తెలుగు బృహస్పతి

## చిత్రపటానికి ఘన నివాళులు

వేంపల్లె మేజర్ న్యూస్: మాజీ ప్రధాని పివి నరసింహారావు తెలుగు బృహస్పతి, ఆర్థిక మాంత్రికుడని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి కొనియాడారు. శనివారం పీవి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీవి నరసింహారావు ఇందిరా, రాజీవ్ గాంధీ ల మంత్రి వర్గాల్లో రక్షణ, విదేశాంగ, హోమ్, మానవ వనరుల శాఖల మంత్రిగా సేవలందించినట్లు తెలిపారు. క్లిష్ట సమయంలో ప్రధాన మంత్రి పదవిని స్వీకరించి, మైనారిటీ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపారని, ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపాడారన్నారు. దక్షిణ భారత్ నుంచి తొలి ప్రధాని పీవి నరసింహారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, నాగరాజు, శేఖర్ పాల్గొన్నారు.



# సగిలేరు గురుకుల పాఠశాలను తరలిస్తే ఆందోళన చేపడతాం

## సగిలేరు గురుకుల పాఠశాలను అక్కడే కొనసాగించాలి..

## ఆర్డీవో కార్యాలయ ఏవో వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నాయకులు

బద్వేల్ మేజర్ న్యూస్.. సగిలేరు గురుకుల పాఠశాలను తరలిస్తే ఆందోళన చేపడతాంమని ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నాయకులు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. బద్వేల్ నియోజకవర్గంలోని సగిలేరు గురుకుల పాఠశాలను తరలించాలని ఇచ్చినఆదేశాలను తక్షణమే ఆపాలని లేకపోతే విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) సంఘాల ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఏవో గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్నిలు సంయుక్తంగా మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం బి.కోడూరు మండలం, సగిలేరు బాలుర గురుకుల పాఠశాల 1983 ఏర్పాటు చేయడం జరిగిందని,అప్పటినుంచి ప్రతి ఏడాది దాదాపు 600 మంది విద్యార్థులు పైగానే విద్యను అభ్యసిస్తూన్నరని, సదరు గురుకుల బాలుర పాఠశాల ఆహ్లాదకరమైన చక్కని వాతావరణంలో ఉన్నదని, గత కొంత కాలంగా సగిలేరు గురుకుల పాఠశాలను ప్రభుత్వం పట్టించక పోవడం వలన ప్రస్తుతం పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సరైన మౌలిక సౌకర్యాలు కరువయ్యాయని, బ్రహ్మంగారి మఠంలోని తోట్లపల్లి సమీపంలో ఉన్న మహా గురుకులం విలీనం చేసేందుకు కలెక్టర్ నిర్ణయం తీసుకుంటే బద్వేల్ నియోజకవర్గంలోని అధికార, విపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, ఇన్చార్జిలు ఏమయ్యారో ఎక్కడ ఉన్నారో అడిగే నాధుడే కనిపించడం లేదని వారు విమర్శిం చారు. కనీసం గురుకుల పాఠశాలను నిలిపేందుకు మాట్లాడే ధైర్యం చేయక పోవడం సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. తోట్లపల్లి దగ్గర నిర్మాణం రూపొందుకున్న మహా గురుకులంలో జూలై రెండవ తేదీ నుండి తరగతులు ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ స్వయంగా ఆదేశాలు ఇవ్వడం సరైనది కాదన్నారు. దాదాపు 900 మంది విద్యార్థులకు విద్యా




వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో ఇప్పటికే సగిలేరు, బ్రహ్మంగారిమఠం గురుకుల పాఠశాలలో పాత భవనాలలోని విద్యార్థులను తరలించవాలనుకోవడం ఆయా ప్రాంతాల ప్రజలను, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి కాదన్నారు. తోటపల్లి మహా గురుకులానికి కొత్త అడ్మిషన్ల కొరకు కౌన్సిలింగ్ నిర్వహించి నూతన విద్యార్థులను ఎంపిక చేసి తరగతులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని, నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు కొరత లేకుండా చూడాలన్నారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన-పోరాటాలు చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు సగిలేరు గురుకుల పాఠశాలను అక్కడే కొనసాగించాలని అక్కడ ఉన్న విద్యార్థులకు నూతన భవనాలు, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంపల్లి అజయ్‌కుమార్, డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

# స్టీరింగ్ కమిటీలో ప్రొఫెసర్ డాక్టర్ లలితకు చోటు



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ సీనియర్ సిటిజన్స్ విభాగంలో "జెరియాట్రిక్ కౌన్సెలింగ్" పై అడ్వాన్స్ కోర్సు మాడ్యూల్‌ను సిద్ధం చేయడానికి ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీలో సభ్యురాలుగా యోగి వేమన విశ్వవిద్యాలయం సైకాలజీ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ కె లలితకు చోటు లభించింది. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ (ఎన్.ఐ.ఎస్.డి) సంస్థ వృద్ధుల కోసం మాడ్యూల్ ను సిద్ధం చేయనుంది. అడ్వాన్స్ కోర్సు అయిన "జెరియాట్రిక్ కౌన్సెలింగ్" కోసం సమగ్ర కోర్సు పాఠ్యాంశాలు, మాడ్యూళ్ళను అభివృద్ధి చేసే లక్ష్యానికి అనుగుణంగా చైర్మన్ తో పాటు ఆరుగురు సభ్యులు గల స్టీరింగ్ కమిటీని నామినేట్ చేసింది. చైర్మన్ గా ఎన్.ఎస్.ఐ.డి డిప్యూటీ డైరెక్టర్ (సీనియర్ సిటిజన్ డివిజన్) డాక్టర్ హెచ్.సి శ్రీధర్ చెన్నకేశవ రంగారెడ్డి తో పాటు వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులతో కూడిన కమిటీలో వై.వి.యూ నుంచి డాక్టర్ లలిత పనిచేయ నున్నారు. ఇప్పటికే ఉన్న జాతీయ నైపుణ్య చట్రాలకు అనుగుణంగా కంటెంట్ ను రూపొందించడం, తగిన అధ్యయన సామగ్రి, అభ్యాస వనరులు, అంచనా పద్ధతులను సిఫార్సు చేస్తారు. స్టీరింగ్ కమిటీ పదవీకాలం కోర్సు మాడ్యూల్స్ చివరిగా పూర్తయ్యే చేసి సమర్పించే వరకు ఉంటుందని ఎన్.ఎస్.ఐ.డి డిప్యూటీ డైరెక్టర్ (సీనియర్ సిటిజన్ డివిజన్) డాక్టర్ హెచ్.సి శ్రీధర్ చెన్నకేశవ రంగారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. భారత ప్రభుత్వ జాతీయ సంస్థలో యోగి వేమన విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లలితకు చోటు దక్కడం ప్రశంశనీయమని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, కుల సచివులు ఆచార్య పి పద్మ, సైకాలజీ విభాగాధిపతి డా. వి. లాజర్ సహచర అధ్యాపకులు ఆమెను అభినందించారు..

# ఈద్గా ప్రహరికి నిధులు కేటాయించండి

## నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవికి వినతిపత్రం



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక ఈద్గా ప్రహరీ గోడకు నిధులు కేటాయించాలని ముల్లా మసీదు కమిటీ అధ్యక్షుడు హిదాయతుల్లా, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి బిటెక్ రవిని కోరారు. ఆ మేరకు శనివారం మసీదు కమిటీ సభ్యులు, మైనారిటీ కార్యదర్శి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈద్గా చుట్టూ ఉన్న ప్రహరీ గోడ ప్రస్తుతం పూర్తి శిథిలావస్థకు గురైందని, దీంతో ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వివరించారు. ఈద్గా ప్రాంతమంతా అపవిత్రం అవుతుందన్నారు. శిథిలావస్థకు గురైన గోడ స్థానంలో కొత్త నిర్మాణం చేపట్టాలని, దీనికి ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజూరు చేయించాలని మసీదు కమిటీ సభ్యులు కోరారు. ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామని, నిధులు విడుదల య్యేందుకు శ్రద్ధ చూపుతానని బిటెక్ రవి హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మసీదు ఇమామ్ కరిముల్లా, కమిటీ సభ్యులు షేక్షావలి, నౌషాద్ ఆలి, మహమ్మద్, నజీర్ పాల్గొన్నారు.

# పని భారాన్ని తగ్గించాలని నిరసన ప్రదర్శన

## పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తూ అధిక పనిభారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ కార్యదర్శులు శనివారం కడప అంబేడ్కర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సదర్భంగా ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు అన్వర్‌బాష మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో తాము విపరీతమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నామన్నారు. ఉదయం 6 గంటల నుంచి పారిశుద్ధ్య పనులు మొదలుకొని గ్రామ, వార్డు సచివాలయ సర్వేలు, గుగూల్ మీటింగ్‌లు, వాట్సాప్ మెసెజ్‌లు, స్ప్రెడ్ షీట్, వివిధ యాప్స్‌లో ఫోటోలు, వీడియోలు అప్‌డేట్ చేయడం, ఇందుకోసం ప్రజల మొబైల్ ఫోన్ల నుంచి ఓటీపీలు సేకరించడం తదితర పనులు అప్పగిస్తున్నారని తెలిపారు. ఏ శాఖలో లేని విధంగా పంచాయతీరాజ్ లోనే ఐవీఆర్‌ఎస్ పద్దతి తీసుకు రావడం దురదృష్టకరమన్నారు. సత్వరమే ఐవీఆర్‌ఎస్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రలను పంచాయతీలకే అప్పగించి పారిశుద్ధ్య పనులు చేయించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు కేవలం రూ. 6 వేలు మాత్రమే గౌరవ వేతనంగా ఇస్తుండడంతో పనిచేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. చెక్‌పవర్ సర్పంచ్‌కు ఉన్నప్పటికీ వారి గౌరవ వేతనాలు చెల్లించడానికి పంచాయతీ కార్యదర్శులను ఒత్తిడికి గురిచేయడం తగదన్నారు. పారిశుద్ధ్య కార్మికుల గౌరవ వేతనాన్ని పెంచి ప్రభుత్వమే వారిని నియమించాలని కోరారు. వీటితోపాటు పంచాయతీ కార్యదర్శుల ఇతర అనేక సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు సన రాజేష్, లక్ష్మీపతి,సాయిప్రతాప్‌రెడ్డి, సునీల్, ఎస్‌ఎండి యాకూబ్, లక్ష్మినారాయణరెడ్డి, జి.భాస్కర్, సీఎం గంగులయ్య, శ్రీనివాసులు తోపాటు మహిళా ఉద్యోగ సంఘ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాయలసీమ సాధనకు ఉద్యమిద్దాం!

## రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర సాధనకు ఉద్యమిద్దాం! సువర్ణ రాయలసీమను సాధిద్దామని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏన్ని ప్రభుత్వాలు వచ్చిన తరతరాలుగా రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతోందని, ఈ అన్యాయాలను చాటేందుకు రాయలసీమ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ప్లీనరి సమావేశాలు, బహిరంగ సభను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే నెల13న అనంతపురంలో పార్టీ ప్లీనరి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్లీనరి సమావేశాలకు పెద్ద ఎత్తున పాల్గొని, సీమకు రావాల్సిన, కావాల్సిన అనేక విషయాలపై చర్చిస్తామని, రాయలసీమ సాధనకు పిడికిలి బిగిద్దామని తెలిపారు.

# జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షలో టాపర్స్‌గా మహిళా న్యాయవాదులు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప బార్ అసోసి యేషన్ హాల్ నందు భారత న్యాయవాదుల సంఘం శనివారం నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షలో మహిళా న్యాయవాదులే టాపర్స్ గా నిలిచారని కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సి.సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, ఉపాధ్యక్షులు ఏ.ఉమాదేవి ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఐ.ఏ.ఎల్ జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షలు నిర్వహించిందని అందులో భాగంగా కడపలో జరిగిన మోడల్ పరీక్షలో 25 మంది యువ న్యాయవాదులు పరీక్ష రాసినట్లు తెలిపారు. మల్టిపుల్ ఛాయిస్ పద్ధతిలో 100 ప్రశ్నలకు 100 మార్కులకు గాను ఎం.మీనాక్షి 95, బి.జుబేదా 92, ఎం.స్పందన 91, కే. సునీత 85, ఎస్. ప్రవల్లిక 84, ఎస్. అస్మతియా 83 మార్కులు సాధించారని ఐ ఏ ఎల్ నాయకులు ప్రకటించారు. అంతకుముందు కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు. సేవా భావంతో రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షను భారత న్యాయవాదుల సంఘం నిర్వహించడాన్ని ఆయన అభినందించారు. మోడల్ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చాయని ఎవరు నిరుత్సాహపడకూడదని పట్టుదలతో మరింతగా కృషి చేయాలని ఆయన సూచించారు. మోడల్ పరీక్ష నిర్వహణలో సీని యర్ న్యాయవాది సంపత్ కుమార్ పాల్గొని జూనియర్ న్యాయవాదులకు సూచనలు సలహాలు ఇచ్చారు. మోడల్ పరీక్ష నిర్వహణలో కడప బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షు లు, మునికుమార్ రెడ్డి, ఐఏఎల్ న్యాయవాదులు ఆర్ జగదీశ్వర్ రెడ్డి, కె. సూర్యనారాయణ రెడ్డి అర్చన, సోనీ, రమ్య గీత పాల్గొన్నారు.

# ఎంపికైన విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ

## కౌన్సిలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



వేంపల్లె మేజర్ న్యూస్: ఆర్జియూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు ఈనెల 30, వచ్చే నెల 1వ తేదిల్లో కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగు తుందని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. శనివారం ఈ పక్రియలో పాల్గొనే అధ్యాపక, ఇతర బృందంతో ఆయన సమావేశం నిర్వహించారు. పలు దిశానిర్దేశాలను తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు కాల్ లెటర్ లో తెలిపిన విధంగా ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీ లు, తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఫోటోలతో పాటు సంబంధిత ఫీజుతో, కేటాయించిన తేదిల్లో కౌన్సిలింగ్ కి హాజరు కావాలన్నారు. అంతేకాకుండా కౌన్సిలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అకాడమిక్ డీన్ రమేష్, పిఆర్ఓ తిరుపతి రెడ్డి, అధ్యాపక, ఇతర బృందం పాల్గొన్నారు.